**తను అంతలో వుండి అతడ్నీ అంతలోనే వుంచేసింది శాంతి. కాని సారథికి శాంతి కావాలి. ఎలా? వారిరువురి మధ్య కల చిత్రహింసే అహింసాత్మకమైన ప్రేమకథ. లేక చిన్న పూల పడవ**


"చదువుకునే రోజుల్లో ఎన్నోసార్లు కలసి పిక్‌నిక్స్‌కి వెళ్ళాం, పిక్చర్స్‌కి వెళ్ళాం....కలసి ఎన్నోచోట్ల తిరిగాం.... నాకు తెలుసు నీ బలహీనతలు....అందుకే నేను నేనుగానే మిగిలిపోయాను. కాని ఎప్పటికప్పుడు నువ్వు ఇలా నన్ను చిత్ర వధ చేస్తూనే వచ్చావు....ఇంకా ఎందు కింత శాంతిగా, ఆనందంగా, స్వేచ్ఛగా ఉన్నాననే కదూ నీ అసూయ? బాధపెట్ట టానికి, మధనపడటానికి కూడా కొన్ని హద్దులున్నాయి..వాటినీవరకే అనుభవించి నేను మొద్దుబారిపోయాను. మళ్ళీ నన్నిలా కదిలించకు....నన్నిలా ఏడిపించకు సారథీ.

"నేను సునీత ఊరేమోనని వచ్చాను. మిమ్మల్ని చూసి చాలా రోజులయిందని ఈ మధ్య కాలంలో నీ దగ్గిరనుంచి మామూలు కుశల ప్రశ్నలతోవచ్చే ఉత్తర మైనా రాలేదని వచ్చాను..... కాని కాని.... నువ్విలా...." గొంతు గాద్గదికమై బుగ్గలూ పెదాలూ ఎర్రబడి ఒంట్లో వున్న రక్త మంతా ముఖంలోకి వచ్చినట్లై బట్టలన్నీ ఒక పక్కగా పెట్టుకుని సూటుకేస్ సర్దు కునే శాంతి ఇహ సర్దలేనట్లు మంచంమీద కూర్చుంది.

కిటికీ దగ్గరగా ఉన్న కుర్చీలో కూర్చుని బయట విశాలమైన ఆవరణలోని చెట్లను క్రమ్ముకొచ్చే మబ్బులను చూస్తూ ఏదో లోకంలో ఉన్నట్లు... ఏనాటినుంచో పొందా లనుకున్నది పొందినట్లు....తనకింత సంతృ ప్తిని, సంతోషాన్ని....ఏనాడూ ఎరగని వో విధమైన మత్తుని ఆ క్షణమే అనుభ విస్తున్నట్లు సారథి చాలా నిశ్చలంగా, నిండుగా ఉన్నాడు.

జరగ కూడనిది జరిగితే అతని కేవిధం గానూ తను దూరమైపోలేదని ఎన్నాళ్ళు గానో ఎంత... ఎంతగా అనిపించినా అతన్ని అంతలోనే ఉంచేసింది.

అందుకేనేమో తనిన్నాళ్ళూ శాంతిగా, నవ్వుతూ, నిండుగా బ్రతక కల్గింది. అతన్ని స్నేహితునిగా ఆప్యాయంగా చూడగలి గింది....కాని -ఇహముందు అది తనకి సాధ్యమా!"



# శాంతి పర్వం

పైడిపల్లి నిర్మల

# రవీంద్రుడొచ్చాడు

రవీంద్రుడొచ్చాడు నిన్నటి
రాత్రి కలలో.
వెండి గడ్డంలా నవ్విన
విరి వెన్నెలలో.

రాగోదయాలు
రసోదయాలు.
శిశిరం నొసట వసంత
శిశూదయాలు.

పాటల దోసిళ్లు
పలుకుల పుప్పొళ్లు.
అమృత స్నాత స్వాంతంలో
అల్లో నేరెళ్లు.

"అల్లోనేరెళ్ళో
చందా మామల్లో"

బృందగానం కొసకొమ్మలో
పెచ్చేగిపోయిన ఉరుము.
'అశనిని నేను, ఉల్కను నేను;'
ఆఘోరకం అగ్నిస్వరము.

పలికింది నజురుల్ గొంతుక
కల కాకలిని ఛేదించి.
జ్వాలాకృతి పుట్టింది రాగ
మాలాకృతి నుంచి.

రవీంద్రుడు—నజ్రుల్
నజ్రుల్—రవీంద్రుడు.
కాకలి—అగ్రాకలి
ఆగ్రహం—అర్చనం.

ఒక శక్తి కుమ్మకొచ్చింది
ఉభయ ధ్రువాల తలలు వంచి.
అప్పుడు అందంగా ఎలుగెత్తింది
ఆవిరి తీగల కాల విపంచి.

—డాక్టర్. సి. నారాయణరెడ్డి

ఇందాకటి సంఘటనకు గుర్తుగా ఇంకా గుండె వడి వడిగా కొట్టుకుంటూనే ఉంది శాంతికి.

సన్నటి వణుకు శరీరం నిండా ప్రాకి కూర్చోలేక, నిల్చోలేక సూట్‌కేస్ సర్దుకుని వెళ్ళే స్థయిర్యం లేక, ఇతన్ని వదిలి తను వెళ్ళగలదా అనే భయం....కాని వెళ్ళాలి అనే నిజం....శాంతి ఇహ ఆలోచించలేక పోయింది.

చకచకా, పొందిగ్గా బట్టలు సదత పెడుతున్న సారథిని చిత్తరువులా అతనేం చెప్తున్నాడో కూడా సరిగా వినకుండా చూస్తూ కూర్చుంది శాంతి. ఈ మనిషిని వదిలి ఎలా వెళ్ళాలి? ఎలా వెళ్ళేది? శాంతి చేతుల్లో ముఖం దాచుకుంది.

వంగి బట్టలు సర్దుతున్న సారథి మంచం చివర కూర్చున శాంతికి దగ్గరగా వంగి "ఇక్కడున్నావు శాంతి చూడు హృదయం నిండా నువ్వే...."

అతని రెండు చేతులూ మంచంమీద పెట్టి వంగటంవల్ల శాంతికి అతని చేతుల్లో బందీ అయినట్లే అనిపించింది. ముఖం దగ్గరగా చేతికి అందుబాటులో ఉన్న ఆ షైపుచ్చుకుని దగ్గిరగా లాక్కుంటే ఊపిరి బిగబట్టి రెండుకళ్ళూ గట్టిగా మూసుకుంది శాంతి.

"శాంతీ" సారథి సూట్‌కేస్ మూసేశాడు.

"నీకెన్నో చెప్పాలనుంది....కాని నువ్వు వెళ్ళిపోతానంటున్నావు. సరే.... సునీత ఏమయిందనో అన్నావు కదూ?" సునీత స్టేట్స్‌కి వెళ్ళింది...."

దిమ్మెరపోయినట్లు చూసింది శాంతి.

"నా ఓటమిని ఒప్పుకోలేని బలహీనత నీకు తెలుసుగా. అందుకే వ్రాయలేదు. నా అహం దెబ్బతిన్నది. ఉబికి వచ్చే కన్నీరు ఎంతసేపు, కంటి వెనుకే ఇంకి పోతుంది శాంతీ. అలాంటిదే నీ దగ్గిర నేను ఏదయినా దాచటమనేది అన్నీ చెప్తాను...."

'సారథీ..కాలింగ్ బెల్ మ్రోగుతోంది' ఎవరో వచ్చారు.

గేటు వరకూ వచ్చిన సారథి—

"శాంతి ఈ రోజు ఉండిపో శాంతీ.... నీతో నేను చాలా చెప్పుకోవాలి."

"సారథీ నాతో నువ్వు స్టేషన్ వరకూ వచ్చినా నేను వెళ్ళలేను. ఏ నిమిషంలో తిరిగిపోదామనిపిస్తుందో" మాటలు కూడా సరిగా రావటంలేదు శాంతికి.

"స్టేషన్‌కి వస్తాను."

"నా మీద ఒట్టు....అదిగో డ్రైవర్ వస్తున్నాడు."

"శాంతీ... ఇటు చూడు"

"ఊహూ... నేను చూడను... ఉండను."

పైన మేడమీదనుంచి ఆడా, మగా ఉత్సాహంగా చూస్తున్నారు.

"చూడు వాళ్ళు ఎలా చూస్తున్నారో వాళ్ళని డిసప్పాయింట్ చేయకు....డ్రైవర్ స్టేషన్" కారు కదిలిపోయింది.

* * *

"అతను నీకెంత హెల్ప్‌గా ఉంటాడు. సువ్వేం చేస్తావు నీ అందం అలాంటిది. ఎంతమందినైనా నీ చుట్టూ తిప్పుతుంది. అందుకే అతను అందరికీ సారథి. నీకు మాత్రం సాథీ" గోలగోలగా నవ్వులు.

"ఎంత బాగా చెప్పావే" ప్రశంసలు....

"ఛీ.... చాల్లే ఊరుకోండి" శాంతి చిరు కోపం చూపించింది.

"ఓ మేరే జీవన్ సాథీ" లీల పాట మొదలు పెట్టింది.

శాంత నవ్వుకుంటూ వచ్చేసింది.

"ఏంటి శాంతి నీలో నువ్వు నవ్వుకుంటున్నావు ఇది రోడ్డు."

కారు డోర్ తీసుకుని సారథి ప్రక్కన కూర్చున్న శాంతి ఇంకా నవ్వుతూనే వుంది.

"నాక్కూడా చెప్పు నవ్వుతాను."

"నువ్వు నన్ను ఎప్పుడూ అంటిపెట్టుకుని ఉంటావుట. అసలు ఇన్నాళ్ళుగా మనం ఇలా చాలా మామూలుగా స్నేహం ఎలా చెయ్యగలిగామని.. నువ్వు అందరికీ సారధివైనా నాకు సాథీవనీ "చటుక్కున ఆపేసింది శాంతి "ఊ.... ఇంకా" సారథి ఎర్రటి పెదవులు చాలా అందంగా నవ్వాయి.

"లీల చాలా బాధపడింది.... అరుణ్‌తో సినిమాకెళ్తే చాలా ఎక్సైట్ అయిపోయాడట.... మరి .... మీ స్నేహం .... ఎలాంటివి లేకుండా........ ఏమోనబ్బా.... కాని సాథీ వీళ్ళకి ఒక్కవిజం మాత్రం తెలియదు మనిద్దరం విశాఖలో కాలేజి మేట్స్ మని. సాథీ...." శాంతి ఇలా మాట్లాడుతూనే వుంది. సారథి సడెన్‌గా సీరియస్ అయిపోయాడు.

"అవును శాంతీ నీకు సాథీనే నేను.... నీ వెనుకగా ఒక్క అడుగు వెయ్యలేను పిరికిగా. నీ ముందుకు ఒక్క అడుగు వెయ్యలేను ధైర్యంగా. నిజంగా నేను నీకు సాథీనే."

సారథి మాటలు అర్థం కానట్లు చూసింది శాంతి.

ట్రయిన్ ఒక్క కుదుపుతో ఆగిపోయి మళ్ళీ వేగాన్ని పుంజుకుంది. బయట చెట్లు, చేమలు, గుట్టలని దాటి పోవాలని

పరుగెత్తే వెన్నెల చాలా అశాంతిగా ఉంది.

అతని చేతిలో తన చెయ్యి ఎన్నిసార్లు నలిగిపోయింది. అతని ప్రవర్తన చాలా మామూలుగా ఉన్నట్లుంది. తను సిగ్గు పడినా, శరీరం, మనసు, సాధీ....సాధీఅని అలమటిస్తున్నా తను అంతకన్నా నిండుగా బయటపడకుండా "ఉండు సాధీ మరీ చిన్న పిల్లాడిలా."

పెద్దరికంగా ఆ వాతావరణాన్ని తేలిక పరిచేది. తనేమాత్రం రియాక్టయినా అతనేమయిపోతాడో తనకి తెలుసు. అతను తన సమక్షంలో ఏమయిపోయేది తనకి తెలుసు. పిక్చర్స్‌కి వెళ్తే తలనొప్పి కాదు అతనికి వచ్చేది గుండెనొప్పి.

జడబారు, చీర తెలుపు, పూలమాల, ఇవన్నీ అంతే ఆ కోవలోకి చెందినవే....

ఇహ అతని ధోరణి.

"మామూలు జీవితాన్ని నేను భరించ లేను శాంతీ. అలా అలవాటయిపోయింది. నీకు తెలుసుగా నా చుట్టూ నన్ను మించిన వాళ్ళే. ఏదో ఒకరోజు వీళ్ళని మించి పోవాలని ఉంటుంది....నాకు ఎటెండ్ అవ్వటానికి సర్వెంట్స్ ఐదుగురున్నారు.

నాకు కనీసం ముప్పయి మందైనా ఉండా లనిపిస్తుంది. పధ్నాలుగు బెడ్ రూమ్సున్న మా బిల్డింగ్ ఒక్కోసారి నాకు అగ్గిపెట్టెలా ఉంటుంది. కారు లోపలికి వెళ్ళడానికి కనీసం రెండు నిముషాలైనా పట్టదు. కనీసం అయిదు నిముషాలైనా పట్టని ఆ ఆవరణ నాకు బరకత్‌పురా చౌరాస్తాలోనిచిన్న గార్డెన్‌లాగా ఉంటుంది. మా ఫాదర్ తన కారు ట్రబుల్ ఇచ్చి నా కారు తీసుకుంటే నాకు చాలా విసుగనిపిస్తుంది. ఈ స్టేట్ లో మాత్రమే సాగుతున్న మా నాన్నగారి బిజినెస్ మార్పు, చైతన్యంలేని గాను గెద్దును గుర్తు తెస్తుంది, అందుకే శాంతి నేను బిజినెస్ స్టార్టు చేసి నా బ్రాంచెస్‌ని ఇండియా అంతా విస్తరింపజేసి నేనో పెద్ద ఇండస్ట్రియలిస్ట్‌ని అయిపోవా లనుంటుంది. శాంతీ వుండటం కాదు. ఇవి గొంతెమ్మ కోర్కెలూ కావు. నేను చెప్పినవన్నీ మాకున్నవే.... నా హయాంలో వీటి పరిధి పెంచాలని...." ఆవేశంగా, ఉత్సాహంగా చెప్పే సారధిని అభినందించాలో, అపహాస్యం చెయ్యాలో తెలియక తనలాగే ఉండిపోయేది. అదిగో అలాంటి సమయాల్లోనే అతని బలహీనత లేంటో ఏ బలమైన కోరికలవల్ల అతను తనకి దూరంగా ఉంటున్నాడో....తనని పెళ్ళంటూ చేసుకుంటే అతను ఉన్న చోటు నుంచి ముందుకు ఒక్కడుగు వెయ్యలేడని అతను నాకు ఎంత దూరంగా ఉండగలిగితే అంత ఆత్మ స్థైర్యం వస్తుందని....నా పట్ల అతను మామూలుగా ఉండగలిగితే అతని కలలన్నీ విజయవంతంగా ఫలిస్తాయని, కట్టుకునే హర్మ్యాలకు బంగారుపూత పెట్టగలనని అతనికి బాగా తెలుసు. అందుకే అతను తనతో ఎక్స్‌పరిమెంట్ చేస్తున్నాడు.

ఒకరోజు....

"శాంతీ సునీత తెలుసు కదూ నీకు. నీతో చనువుగా వుంటుందా."

"నేనంటే యిష్టమే.... కాని ఎవరిమీద యిష్టాలు, చనువులూ చూపించటానికి



డా॥పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్. వైద్యాచార్య హస్త ప్రయోగం. వరముల బలహీనత. అంగము విన్నదగుట. శీఘ్రస్కలనము. శుక్ల నష్టము. సుఖరోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

SUVARNA

ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలు

BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)

వింటే భారతం వినాలి
తింటే గారెలు తినాలి
చూస్తే
చంద్రశేఖరం, మీనాదేవి గార్ల
నాటక ప్రదర్శనాలు చూడాలి.



See Dr. Chandra-sekharam the greatest mono actor in India and

Meena Devi the Funny Girl of the Telugu stage.



49, III Street
Seethamma Colony
Madras-18.

తనకి టైమ్ ఏది? ఆ లాబొరేటరీలో ఏం చేస్తుందో.... ఒక్కోరోజు రాత్రి ఎనిమిది తొమ్మిది వరకూ ఉంటుందట....అక్కడ లేకపోతే లైబ్రరీలో.... కొంచెం ఏదన్నా మాట్లాడితే అది నాతోనే.... లీల ఏమంటుందో తెలుసా సాథీ....బి... కేర్ ఫుల్... ఏ టెస్ట్ ట్యూబ్ లో సునీత ఆత్మ ఉంటుందో. ప్రాక్టికల్స్ జాగ్రత్తగా చెయ్యండి. పగులగొట్టారో"

సారధి చిన్నగా నవ్వుకున్నాడు.

"సునీత నీకు ఎలా ఉంటుంది శాంతీ?"

"సునీతను చూస్తే నాకు లాబ్ గుర్తుకొస్తుంది.... ఏం? ఆ తర్వాత లాబ్ లో సుకుమారంగా, పల్చగా ఉండే ఏ టెస్ట్ ట్యూబో గుర్తుకొస్తుంది. ఏం?"

"సునీతను నాకిస్తామంటున్నారు. వాళ్ళ ఫాదర్ బిజినెస్ కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు వ్యాపించిపోయింది. బుద్ధిమంతుడు, అందగాడు, చదువుకున్నవాడు వాళ్ళ లైనులో అలవాటుపడినవాడు. వాళ్ళకి"

"వాడు సాథీ. సారీ సారథి" శాంతి సారథి మాటను పూర్తి చేసింది.

"చాలా సంతోషం సారథీ. బంగారు పూత కాదు నీ కలలకు వజ్రాలు, వైఢూర్యాలు కూడా పొదగొచ్చు. పార్టీ ఎప్పుడు మరి."

కారు సడెన్ బ్రేక్ తో ఆగిపోయింది.

చాలాసేపు సారధి స్టీరింగ్ వీలు పుచ్చుకుని అచేతనంగా ఉండిపోయాడు.

అత నెందుకలా అయ్యాడో తనకి తెలుసు

"శాంతీ నీకేమనిపిస్తోంది."

"నాకు చాలా సంతోషంగా ఉంది సాథీ. నీ వనుకున్నట్లు నువ్వు చేస్తున్నావని.... నీ నమ్మకాలను నెరవేర్చుకోగలవని నా నమ్మకం."

కళ్ళల్లో నీళ్ళు ఎలా నిగ్రహించుకోవాలో తనకు తెలియలేదు.

*    *    *

సారథి పెళ్ళికి వెళ్ళింది. చాలా ఆనందంగా, నవ్వుతూ తుళ్ళుతూ తిరిగింది.

సారథి ఉన్నంతలోనే ఉండి ఎంత పుణ్యం కట్టుకున్నాడు.... ఏదన్నా జరిగి ఉంటే తనింత శాంతిగా ఉండగలిగేదా? స్నేహం ఇంత మధురంగా ఉంటుందా?

తరువాత తను లెక్చరర్ అయింది.

సాథీ ఉత్తరాలు వ్రాశేవాడు.

బంగారు కలలకు పునాదులు పడ్డాయని, ఇహ పైకిలేపటమే తరువాయి అని ఇలాంటి ఉత్తరాలు ఆరు నెలలపాటు పునాదుల్లోనే వుండగా మరో రకం ఉత్తరాలు.

నా సామర్ధ్యం నీకు తెలుసుగా.... ఎప్పుడో ఆ పునాదులమీద బిల్డింగ్ లేపేస్తాను ఒక్క సంవత్సరం తరువాత.

"శాంతీ క్షేమమా.. మేము బాగానే ఉన్నాము.. నువ్వు.. బాగున్నావా.... వార్తలేం లేవు బిజీగా ఉంటున్నాను.... సునీత నిన్ను అడగమంటోంది."

ఒక్క ఆరు నెలల పాటు వచ్చిన ఈ చిన్న చిన్న ఉత్తరాలు తనకి కంఠోపాఠం అయిపోయినాయి.

తరువాత అయిదారు నెలలు ఉత్తరాలే లేవు. అందుకేగా తను వెళ్ళింది చాలా రోజులయింది. చూడాలి అనే కోర్కెను చంపుకోలేక వెళ్ళింది. రాగానే ఎంత డిజప్పాయింట్ అయింది. సారథి లేడు. సునీత లేదు.

ఆ రోజు గడిచిపోయింది.

వీళ్ళిద్దరూ ఎక్కడ....ఎవర్ని అడిగినా ఏంటో చెప్తున్నారు.... ఒక్కటీ సరిగ్గా అర్థం కావటంలేదు. మధ్యాహ్నం వస్తారేమో....ఈ లోపల తను చిన్న షాపింగ్ చేసుకుంది, వాళ్ళు రాలేదు. సాయంత్రమయింది. ఇహ బోరు భరించలేనట్లు-పోనీ. ఏదన్నా పిక్చర్ కెళ్తే చెప్పులు వేసుకునే ప్రయత్నంలో ఉండగానే కారు హారన్ వినిపించటం గేటు తీసిన తోటమాలి ఏదో చెప్పటం .... కారులోనుంచి తల బయటకి పెట్టి పైన కిటికీలో కుతూహలంగా, ఆనందంగా చూసే నన్ను చూసి చెయ్యి ఊపి...............కనీసం కారు గారేజ్ లో అన్నా పెట్టకుండా ఉత్సాహంగా పరుగెత్తుకొచ్చాడు సారధి. తను ఇంకా కిటికీలోనుంచి చూస్తూనే ఉంది ఎంత త్వరగా వచ్చాడో!....

సాథీ రెండు చేతులూ తనను దగ్గరగా లాక్కున్నాయి. "శాంతీ" సాథి తన పెదిమలు మృదువుగా తాకుతున్నాడు. అతన్నుంచి విడిపోవటానికి మనసును, శరీరాన్ని ఎంతగా కూడదీసుకోవాల్సి వచ్చింది. అయినా తనేంటి.. సాథీ చేతుల్లో కరిగిపోవటానికే అక్కడికి వెళ్ళింది? కేవలం అందుకోసమే వెళ్ళినట్టు అతనలా దగ్గిరకు తీసుకోగానే తనేమైపోయింది.

తెల్లగా తెల్లవారిపోయింది.. విశాఖపట్టణం వచ్చేసింది. శాంతికి ఆ రైల్లో అలాగే తెలియని గమ్యాలకు వెళ్ళిపోవాలనిపించింది.

"అమ్మా.... పెట్టె."

కూలీ కేకతో ఉలిక్కిపడింది శాంతి.

*    *    *

పట్టుమని పదిరోజులు గడవలేదు.

శాంతి జీవచ్ఛవంలాగా అయిపోయింది, ఈ పదిరోజులలో తనిలా అయిపోవ

టానికి కారణం వెతికి పట్టుకుంది శాంతి. ఇన్నాళ్ళూ ఏదో అడ్డుతెర ఇద్దరిమధ్యా నిలచి తననిలా సాథీకి ఎడంగా నిలబెట్టింది.

ఇన్నాళ్ళూ ఇంత శాంతిగా తను బ్రతక కల్గింది.

తనకిక శాంతిలేదు .... సాథీ లేకుండా తను బ్రతకాలేదు - హు టా హు టి ని ప్రయాణం.

* * *

శాంతిని చూడగానే సారథి ఆనందాశ్చర్యాలలో మునిగిపోయాడు. కాని శాంతి ఊహించినట్లు సారధి శాంతినే విధంగానూ ప్రశ్నించలేదు.. తను అడగాలనుకున్నవి కూడా శాంతి ఏమీ అడగలేదు.

ఎంత త్వరపడి వచ్చాను. ఏదో ఆవేశంలో.... భారంలేని ఒంటరితనంలో.... అతనేదో దగ్గరిగా తీసుకున్నాడని తను ఇంతగా అశాంతిపాలై ఇలా పరుగెత్తుకుని అతన్నిచూడటానికి రావటం ఏ మి టి? అయినా సునీత ఎందుకిలా అర్థంతరంగా స్టేట్స్ కెళ్ళింది.

"సాథీ ఈ మధ్య నా హెల్త్ అంత బాగుండటంలేదు. ఎవరయినా స్పెషలిస్ట్ దగ్గరకెళ్దాం."

బయటికి వెళ్ళటానికి సిద్ధమయి ఒంగి బూటు లేసు కట్టుకునే సారథి త లె త్తి శాంతిని ఆపాదమస్తకం క్షణంలో పరిశీలించి చూశాడు. ఎర్రటి పెదవులు నవ్వుతో సన్నగా విచ్చుకోబోయి, అది చూపించటం యిష్టం లేనట్లు బూటు లేసు కట్టుకోవటంలో మునిగిపోయాడు.

"సునీత స్టేట్స్ కెందుకెళ్ళిందో చెప్పలేదు. వాళ్ళ ఫాదర్‌తో చూ ట్టా ని కి వెళ్ళిందా."

"నాకు టైమేలేదు శాంతీ.. సాయంత్రం వస్తాను. నీ సందేహాలన్నీ అప్పుడు తీరిగ్గా తీరుస్తాను ఓ. కె.... బై ........ సాయంత్రం రెడీగా ఉండు."

సారథి వచ్చిన తరువాత లేవచ్చులే అనుకుని నిద్రపోయింది శాంతి. ఎవరు తనకింత దగ్గిరగా కూర్చున్నారు. సాథీ కాదుకదా! ఆ చెయ్యి తన చేతుల్లోకి తీసుకుంటే ఎంత బాగుంది. శాంతి పెదవుల మీద తియ్యని నవ్వు. ఇం త మత్తుగా వుందేమిటి. గుండెలమీద బ రు వు గా ఇదేంటి? ప్రయత్నంమీద కళ్ళు విప్పుకుని చూసిన శాంతికి తన గుండెలమీద తల ఆన్చుకుని వున్న సారథి కనిపించాడు. అంతే వచ్చిన దగ్గరనుంచీ తనతో ఏమీ మా ట్లా డ లే ద ని త నెం దు కిం త అభిమానాన్ని పోగొట్టుకుని ఇ క్క డి కి వచ్చింది, బెట్టుగా ఉండాలి. బయటపడి

మీ కాపీని రిజర్వు చేసుకోనండి.

SEX (సెక్స్) సమస్యలపై డాక్టరు యలమంచలి శివాజీగారిచే సవివరణలతో కూడి విజ్ఞానవంతమైన శీర్షిక. ప్రత్యేక మహిళావిభాగము. మరికొన్ని కొత్త శీర్షికలతో జ్యోతి వార పత్రిక వెలువడింది.

స్థానిక ఏజెంటుద్వారా విడి ప్రతి 0-25
పోస్టుద్వారా సం॥ చందా 15-00
ఏజెంట్లు లేనిచోట్ల కావలెను.
మేనేజరు: జ్యోతి వారపత్రిక,
గవర్నరుపేట, విజయవాడ-2.

మార్గో సబ్బు

కేవలం చర్మాన్ని శుభ్రపరచటమే కాదు-దానికి క్రిమి సంహారక, ఏంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి.

యీ మధ్యనే ప్రచురించిన ఒక ప్రఖ్యాత పరిశోధనా కేంద్రం యొక్క పరీక్షల ద్వారా యీ విషయంవెల్లడయింది.

ప్రకృతి యొక్క ప్రత్యేత కానుక నీమ్ ఆయిల్ [వేపనూనె]తో తయారు చేయబడింది మార్గో సబ్బు, మార్గో సబ్బు కేవలం చర్మాన్ని శుభ్రపరిచే 'టోయ్‌లెట్' సబ్బు మాత్రం కాదు. దీనిల ప్రకృతి సిద్ధమైన మూలికలు, ఔషధ లక్షణాలు పూర్తిగా వున్నాయి

ఈ కారణం వల్ల మార్గో సబ్బు 1920 నుండి నేటివరకు ఒకే విధంగా జనప్రియమైనది.

అన్నివయస్సుల వారికి — అన్ని కాలాలకు చర్మాన్ని ఆరోగ్యంగా, సౌందర్యంగా ఉంచటానికి ఒకే ఒక సబ్బు — మార్గో




IDL/MGN/1Te

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ సతాం ధనం సాధుభి రేవ భుజ్యతే।
దురాత్మభి ర్దుశ్చరితాత్మనాం ధనం।
శుకాదయశ్చూతఫలానిభుంజతే।
భవంతి నింబాః ఖలుకాకభోజనాః॥

మంచివారి సంపదలు మంచివారి అనుభవానికి, దుర్జనుల సంపదలు దుష్టచరిత్రుల వినియోగానికే అవుతున్నాయి. మామిడి పండ్లను చిలుకలు ఆరగించడం, వేప పండ్లను కాకులు తినడం లోకంలో జరుగుతూనే వుంది కదా।

కంఠస్థం చేయాలి।

పోకూడదు అని ఇన్నీ అనుకున్న శాంతి ఏ ఆలోచనా లేకుండా సారథీ, తనే ప్రపంచంలో ఉన్నట్లు, మరెవరితో తమకు ప్రమేయం లేనట్లు గుండెల మీద ఉన్న సారథిని రెండు చేతులతో చుట్టేసింది.

"ఈ క్షణం కోసమే ఎదురు చూశాను శాంతీ....అన్నీ నిశ్చయించుకుని నిన్ను దగ్గరగా తీసుకున్నా నువ్వేమనుకొన్నావో నా పెళ్ళి అయిన రెండు మూడు ఏళ్ళలో నీ మనఃస్థితి ఎలా మారిందో? నీ జీవితంలో మరో వ్యక్తి తారసిల్లలేదని నేనెలా అనుకోను....నా తొందరపాటుకు నా ముఖం చూడవనిపించింది.... కాని నువ్వు వచ్చావు శాంతీ....అప్పుడే నాలో ఆశ తళుక్కుమంది.. అయినా నేను తొందరపడదల్చుకోలేదు.. నీమనసు తెలుసుకోకుండా మొన్నటిలా ఏ రకంగానూ ఆవేశపడకూడదనుకున్నాను.

"పెళ్ళి అయిన తరువాత ఒక నెల రోజులపాటు నేను మా బిజినెస్ విషయాలన్నీ చూసుకున్నాను. ఆ తరువాత సునీత వచ్చింది. నా ఆశయాలు నేరవేరుకోవాలనే ఉత్సాహంతో నేను సునీతతో జీవితం ప్రారంభించాను. మొదటిరాత్రి సునీత నన్ను ఏమని అడిగిందో తెలుసా శాంతీ. సారథీ నేను రీసెర్చి చేస్తాను. ఏనాటికైనా నేనొక పెద్ద సైంటిస్టునయిపోవాలి. నా కోరికలు తీరుస్తావనే నమ్మకమే నన్నీ పెళ్ళికి ఒప్పించింది. సారథి స్థిరంగా, నిశ్చలంగా సునీత చెప్పేమాటలు వింటుంటే నేను డిసప్పాయింట్ అయినమాట నిజమే. కాని ఏదో యం. యస్సీలో గోల్డ్ మెడలిస్ట్ ఆ మాత్రం ఉత్సాహం....ఊహ ఉండకుండా ఉండదు అని నన్ను నేనే సరిపెట్టుకున్నాను. నా లాలనలో నా ప్రేమలో ఇవన్నీ సునీతే మర్చిపోతుంది అని అనుకున్నాను. భార్యగాసునీతదగ్గరనుంచి నేను కోరుకుంది లాబ్‌లో ఎక్సపరిమెంట్స్ చెయ్యటంకాదు "సునీత నేను రీసెర్చిలో జాయిన్ అయ్యాను సారథీ" అన్నప్పుడు నేను నిజంగా చాలా ఆశ్చర్యపోయాను. ఎన్నో చెప్పాను ఈస్టేట్‌లో బిజినెస్‌అంతా నువ్వుమానేజ్‌చెయ్యి సునీతానాకుతోడుగా, అండగా ఉండు సునీతా అని....ఊహూ.... సునీత ఏమనేదో తెలుసా....ఒక పెద్ద లాబ్ కట్టించు .... అందులో గడిపేస్తాను. ఏ విధంగా నీకు అడ్డంరాను........అలా అని వ్రాసిస్తాను అని.

ఇహ రెండవ సంవత్సరం....సునీత కోసం వాళ్ళ కొలీగ్స్ వచ్చేవారు....ఒక్కోసారి సాయంత్రం ఆరు, ఏడు గంటలకు మొదలయే చర్చలు రాత్రి పన్నెండు, ఒంటిగంట వరకు సాగిపోయేవి. నేనూ మర్యాదకోసం కొన్నాళ్ళు పాల్గొనేవాణ్ణి. ఆ అర్ధరాత్రి ఆ తరువాత సునీత ఏం చేసేదో తెలుసా. శాంతి తన బెడ్‌రూములో ఎటు తిరిగితే ఏ బుక్ తగుల్తుందో అన్నట్లు వుండే ఆ లైబ్రరీ కమ్ బెడ్‌రూములో చూశావా సారథీ. నేను చెప్పలేదూ, వాళ్ళ ఆర్గ్యుమెంట్ రాంగ్ 'సీ హియర్' అని చకచకా బుక్స్ తిరగేసే సునీతను చూస్తే ఒకవిధమైన నిరుత్సాహం. ఒకరి మెప్పులకోసంకాని, గుర్తింపుకోసం కాని, కీర్తికోసం కాని ఎదురు చూడకుండా తన ధ్యేయంలో లీనమైపోయిన సునీతను చూస్తే ఒకరకమైన ముచ్చట రెండూ కలిగేవి........ తనకు కావలసిందేమిటో నిర్ణయించుకోగలిగిన మనిషి ఎంత సంతృప్తిగా, ఆనందంగా ఉంటాడో నాకు సునీతను చూస్తే అర్ధం అయేది.. అప్పుడే., నాకున్న బలహీనతమీద నాకు జాలి వెయ్యటం మొదలయింది........ ఇహ నా పరిధిలోకి సునీతను లాక్కుందామని నేను చేసిన చిన్న ప్రయత్నాలు మాయిదరిమధ్యా చిత్రమైన స్పర్ధకి కారణం అయేవి. అసలు మా ఫాదర్ చాలా పొరపాటు చేశారు ........ నాకెందుకీ పెళ్ళిచేశారు....చేసినా ఏ సైంటిస్ట్‌కో చేస్తే నేను చాలా హాపీగా ఉండేదాన్ని. అనేది సునీత. ఏ పౌర్ణమికో అమావాస్యకో సునీత దగ్గరగా ఉన్నప్పుడు నేననేవాణ్ణి.. సునీతా కనీసం నా దగ్గరగా ఉన్నప్పుడయినా నీకు ఇవన్నీ ఎందుకు అని అనిపించదా అని అంటె....నన్ను క్షమించు సారథీ....నిన్నేవిధంగానూ నేను సుఖపెట్టలేకపోతున్నాను.... నేనసలు పెళ్ళిచేసుకోకుండా ఉంటే బాగుండేది సారథీ.... స్త్రీకి భర్త జీవితంలో ఒక భాగం ఒక భాగం కాదు పూర్తిగా అతనే అనే మామూలు నిజం నాకు చాలా వింతగా ఉంటుంది.. సారథీ.. కనీసం నేను నీకు ఒక భాగం కూడా కాదన్నమాట అని నువ్వడిగితే అదికూడా నేను ఖచ్చితంగా అవును అని అనలేను సారథీ.. సారథీ నాకేమనిపిస్తుందో తెలుసా। తొందరగా నువ్వు నన్ను ఈ గదిలో నుంచి పంపిస్తే పోయి ఏదన్నా చదువుకోవాలనిపిస్తుంది.

తెలియకుండా ఆమె మాటలతో, ప్రవర్తనతో నేను సునీతకు చాలా దూరమయిపోయాను. అదికూడా నాకే తెలిసింది. పూర్తిగా ప్రపంచాన్ని మర్చిపోయిన సునీతకు కనీసం ఈ మార్పుకూడా తెలియలేదు.

సునీత స్టేట్స్‌కివెళ్ళటానికి నిశ్చయించుకుంది. వాళ్ళ ఫాదర్ చాలా బాధపడ్డాడు-ఎంతో చెప్పారు. సారథి కష్టమయినపుడు మీ అందరికీ ఎందుకు అని సునీత అన్నప్పుడు అందరూ నన్ను అనటం మొదలు పెట్టారు. తప్పక నేను సునీతకు చాలా

వచ్చచెప్పాను. పోనీ ఇక్కడే వుండు.... నువ్వు కోరుకున్నట్లు నేను అన్ని సౌకర్యాలు కల్పిస్తానని....కానీ సునీత ఒప్పుకోలేదు. "వద్దు సారథీ అక్కడున్న ఫెసిలిటీస్ ఇక్కడలేవు. అక్కడ వుండే ఎంకరేజిమెంట్ ఇక్కడలేవు. నేను ఎంతగా నా గొడవలో మునిగిపోయినా నిన్ను బాధిస్తున్నానేమో అనే ఊహ నా ప్రగతికి ప్రతిబంధకమే అవుతుంది...నేనుకోరుకునే ఇలాంటి గమ్యాన్ని నేను చేరుకోవాలంటే ఊహలు, ఆలోచనలు నాకు రాకూడదు సారథీ.. అని అన్నది సునీత. సునీతను ఆపాలని నాకేమాత్రంలేదు. తన కేం కావాలో నిర్ణయించుకుని ముందడుగువేసే సునీత మనస్తత్వం .... బహుశా ఆ గుణం నాలో లోపించటం వల్ల కావచ్చు....నాకు చాలా చాలా నచ్చింది శాంతి. సునీత వెళ్ళిపోయింది. వెళ్ళేముందు సునీత నాకు ఒక్కటే చెప్పింది. "నాకు కావలసింది నిర్ణయించుకుని నేను నిశ్చింతగా వెళ్ళిపోతున్నాను. నీ నిర్ణయాలకి నేను అడ్డురాను. ఎలాంటి అభ్యంతరమూ నా నుంచిరాదు. నాకు తెలుసు. ఏ లాబ్‌లోనో ఏ ఎక్స్‌పెరిమింట్ చేస్తూనో నా జీవితం.... అంతే....నా కోరికకూడా అదే....సునీత వెళ్ళిపోయింది....సునీత లెటర్స్ వ్రాస్తుంది అప్పుడప్పుడూ. ఇప్పట్లో తనకు ఇండియా వచ్చే ఉద్దేశం లేదని....వరల్డ్ సైంటిస్ట్ కాన్ఫరెన్సులో తను పాల్గొంటున్నానని. రోజులో ఇరవై గంటలు లాబ్‌లో గడిపే నేను నీకు ఎక్కువగా లెటర్స్ వ్రాయలేను....ఏం అనుకోకు. అని....ఫాదర్ నడిగి....మనీ పంపే ఏర్పాటు చెయ్యి...! అని....నేను వ్రాసిన ఎక్విప్‌మెంట్ ఎపుడు పంపిస్తావు....నువ్వు త్వరలో సెటిల్ అవుతావని ఆశిస్తాను అని....ఇవే సునీత ఉత్తరాలు....ఇదే ధోరణి....చివరకు ఆ నాన్‌రెసిడెంట్‌కి ఇండియాలో నేను ఏజెంట్‌గా మిగిలిపోయాను శాంతి.... వింటున్నావా శాంతి. ఇది నా వైవాహిక జీవితం. ఒక కథ చెపుతాను వింటావా శాంతీ.. చిన్నప్పుడు ఎప్పుడో ఎక్కడో చదివిన ఆ కథ ఎప్పుడో మర్చిపోయిన ఆ చిన్నకథ గత రెండు. మూడు సంవత్సరాలుగా నాస్మృతిపథంలో నిలిచిపోయిన కథ.

బంగారంలా మిలమిలా మెరిసిపోయే మెత్తని ఇసుక తిన్నెల్లో, పూలతేరులాంటి చిన్నపడవలో పాలకడలిలో విహరించే ఓ అబ్బాయికి చుక్కలుకాసే ప్రతి రాత్రి అందమైన, గంభీరమైన తన పడవకన్నా ఎన్నో రెట్లు పెద్దదైన ఓ పడవ కనపడుతుంది. అదేంటి అని అయ్యని అడిగితే అది ఓడ అని. ఎగసిపడే కెరటాలమధ్య నిబ్బరంగా నడిచిపోగలదని ఎక్కడో ఆకాశం నేలని అంటేచోట అది ఆగిపోతుందని అక్కడ మనుష్యులు కాదు వుండేది దేవతలని, అవి ఇళ్ళు కావు. వెన్నెల ప్రభలని, వాళ్ళు త్రాగేది నీరు కాదు అమృతమని చుక్కలు చంద్రుడు చేతికే అందుతారని. అది ఏనాటికైనా నువ్వు ఎక్కవలసిందే అని అబ్బాయి తండ్రి చెప్తాడు. ఇలా ఇలా ఆ అబ్బాయి రోజూ ఓడను చూస్తూ ఎప్పటికైనా అది ఎక్కి ఆవలి తీరానికి చేరుకోవాలని....ఆ దేవతల్లో తానూ ఒకడై పోవాలని కలలు గన్న ఆ అబ్బాయి ఒక రోజు మృదువుగా. మెత్తగా. ఒడుదుడుకులు లేకుండా, నిశ్చలంగా నడిచే తన చిన్ని పూల పడవని వదవలేక విడవలేక ఓడ ఎక్కే కోర్కెను చంపుకోలేక ఓడ ఎక్కి వెళ్ళిపోతాడు. ఓడ ఎప్పుడయితే ఎక్కాడో అప్పుడే అబ్బాయి మనసు తన చిన్ని పడవ మీదికిపోయి దిగులయిపోతాడు.... కాని అప్పటికే ఓడ కదిలిపోతుంది. ఇంతసేపు నిశ్చలంగా, గంభీరంగా కనిపించిన ఆ పెద్ద ఓడ అకస్మాత్తుగా కదిలిపోవటం మొదటపెట్టుంది... అబ్బాయి అటూ యిటూ ఊగిపోతూ ఇదేంటి, ఇదేంటి అని భయంతో కేకలు పెడతాడు.... ఇది తుఫాను.. పరిస్థితి ప్రమాదంగా ఉందని చెపుతారు.... అంతే అబ్బాయి గుండెలు అవిశిపోతాయి.... తనకొచ్చే ప్రమాదాన్ని ఊహించికాదు....... తన పూల పడవ ఈ కల్లోలంలో చూసే ఆలనా పాలనాలేక ఎటు కొట్టుకుపోయిందో, ఏమయిపోయిందో, ఎవరు స్వాధీనం చేసుకున్నారో, అబ్బాయికి దుఃఖం సముద్రంలా పొంగి పొంగి వస్తుంది. ఓడ ముక్కచెక్కలవుతుంది. ఆ అబ్బాయి ఏదో సముద్ర తీరంలో కళ్ళు తెరుస్తాడు. ఆ తరువాతకథ సుఖాంతమో, దుఃఖాంతమో.. ఆ చిన్ని పడవ ఏమయిందో నాకు గుర్తులేదు శాంతీ. ఆ అబ్బాయి ఆ ఓడలో పడిన ఆవేదన, తన చిన్ని పడవ ఏమయిపోయిందోనన్న దిగులు, దుఃఖం మాత్రమే నేను పదేపదే అనుభవించేవాణ్ని.

అలసిపోయి, సొమ్మసిల్లిన నన్నువెవరో ఎలుగెత్తి పిలిచారు. రా రమ్మని ప్రేమగా ఆహ్వానించారు. నేను కళ్ళు విప్పాను.... అందంగా....పూల తేరులాంటి నా చిన్న పడవ నిశ్చలంగా నిర్మలంగా, ఏ ఒడుదుడుకులు లేకుండా నువ్వెప్పటికీ నా సాథీవే అంటూ కదిలి, కదిలి ప్రేమగా, మృదువుగా, మధురంగా నా దగ్గిరికి వచ్చింది శాంతీ."

తనను హత్తుకుపోయిన శాంతిని సారథి దగ్గిరగా పూలపడవను నదిలోకి లాక్కున్నట్లు తీసుకున్నాడు. ★

